# 8 మంది పై పిచ్చి కుక్క స్వైర విహారం

- కుక్కల నుండి మా ప్రాణాలు కాపాడండి





**ఖమ్మం, రాజముద్ర న్యూస్** నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో పిచ్చికుక్క దాడి చేసి 8 మందినీ గాయపరిచింది.గ్రామంలో దగ్గరలో ఉన్న వారిపై హఠాత్తుగా దొరికిన వారిపై దొరికనట్లే కరుస్తు తీవ్రగాయాలపాలు చేసింది. పిచ్చికుక్క చేసిన దాడిలో ముజ్జుగూడెం గ్రామానికి చెందిన ఆరుగురికి,ఆచార్లగూడెం గ్రామానికి చెందిన ఒకరిని, నేలకొండపల్లి గ్రామానికి చెందిన యువకుడి పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో పిచ్చికుక్కను స్థానిక యువకులు తరిమి కొట్టారు.. తీవ్ర గాయాలు పాలైన బాధితులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బారి నుంచి తమను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు




**రామారెడ్డి రాజముద్ర న్యూస్** రామారెడ్డి మండలంలోని రైతు వేదికలో శనివారం రోజున స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 21 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు, మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉమలత, ఆర్ ఐ, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఇసన్న పల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల

# అవగాహన సదస్సు



**రామారెడ్డి రాజముద్ర న్యూస్** రామారెడ్డి మండలంలోని మోసంపూర్ గ్రామంలో శనివారం రోజు పౌర హక్కుల అవగాహన సదస్సు తాసిల్దార్ సుమలత, ఆర్ ఐ రవికాంత్, గ్రామ సర్పంచ్ ధార రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, ప్రతి పౌరుడు తన విధులతో పాటు హక్కులను కూడా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ పాల ఘటన.. ఎనిమిది మంది పరిస్థితి ఆందోళనకరం

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 28:** రాజమహేంద్రవరంలో జరిగిన కల్తీ పాల ఘటనలో బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో 15 మంది బాధితులు ఇంకా చికిత్స పొందుతున్నారు. వీరిలో ఎనిమిది మంది ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అలాగే 11 మందికి వెంటిలేటర్‌పై వైద్యులు డయాలసిస్ చేస్తున్నారు. బాధితులకు మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నుంచి ప్రముఖ వైద్య నిపుణులు (శనివారం) రాజమహేంద్రవరానికి వస్తున్నారు. కిమ్స్, అపోలో, ఏఐజీ వంటి ప్రముఖ ఆసుపత్రుల నుంచి నిపుణులు రాజమహేంద్రవరానికి చేరుకోనున్నారువిశాఖపట్నం నుంచి ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవి రాజ్ సూచనల మేరకు ముంబై నుంచి ప్రత్యేకంగా తెచ్చిన ఇంజెక్షన్లతో పదిమంది బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు హెల్త్ బులిటిన్‌లో వెల్లడైంది. పాల వ్యాపారి గణేష్ నుంచి పాలు కొనుగోలు చేసిన 110 ఇళ్లలో 302 మంది ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది సమీక్షిస్తున్నారు.

# మేళ్లచెరువు శ్రమదానంలో పాల్గొన్న పటాన్ చెరువు సర్కిల్ ఉప కమిషనర్ జ్యోతి రెడ్డి

- తెల్లాపూర్ మేళ్లచెరువు పరిసరాలలో వ్యర్థాల తొలగింపు.
- తేనా అధ్యక్షుడు రమణ వారి బృందం శ్రమదానంలో కీలకం.
- మాజీ సాగినీటి సంఘం చైర్మన్ వడ్డే నర్సింలు తోడ్పాటు.
- ప్లాస్టిక్ వ్యర్థాలతో విషమంగా మారబోతున్న మేళ్ల చెరువు భూగర్భం.
- రాబోయే తరాలకు ప్రమాదమే అంటున్న నిపుణులు.
- శ్రమదానానికి సహకరించని చెరువు సమీప గృహ వాసులు స్థానికులు.



**పఠాన్ చెరువు, రాజముద్ర న్యూస్ :-** అధికారము హోదాకు సంబంధం లేకుండా చెరువులను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే శ్రమదానం లో పాల్గొని, భవిష్యత్ తరాలకు భూగర్భ జలాలు విషతుల్యం కాకుండా కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి చెరువుల పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే శ్రమదానంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పఠాన్ చెరువు సర్కిల్ ఉప కమిషనర్ జ్యోతి రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి 263 వ డివిజన్ తెల్లాపూర్ మేళ్లచెరువు ప్రాంతం లో శనివారం రోజు ఉదయం తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ తేనా ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఈశ్వర గారి రమణ వారి బృందంతో కలిసి మేళ్లచెరువు పరిసర ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ తో పాటు జిహెచ్ఎంసి సిబ్బంది, చెరువుల పర్యావరణవేత్త వడ్డే నర్సింలు, తేనా గ్రీన్ ఆర్మీ సభ్యులు పాల్గొని ఉదయం ఏడు గంటల నుండి ఈ శ్రమదాన కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనేక రోజుల నుండి తేన ఆధ్వర్యంలో ఇక్కడి చెరువుల ప్రాంతంలో చేస్తున్న శ్రమదానాన్ని, వారు చేస్తున్న ఈ సేవకు ఉప కమిషనర్ వారిని అభినందించారు. భూగర్భ జలాలను రక్షించుకోవడానికి ఇటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి చెరువులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా ఉప కమిషనర్ జ్యోతి రెడ్డి తెలిపారు.

## మాజీ సాగినీటి సంఘం చైర్మన్ వడ్డే నర్సింలు



అభివృద్ధిలో భాగంగా ఇక్కడి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇక్కడి చెరువులు కుంటలు కూడా అదే విధంగా వాటి రూపురేఖలు దిశలు కోల్పోతున్నాయి. వీటికి ప్రధాన కారణం అధికారుల అలసత్వం ప్రజా ప్రతినిధుల లాభేపేక్షతో ప్రజలకు అనేక నష్టాలు జరిపిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల యొక్క భాగస్వామ్యం ఈ చెరువులను కాపాడుకోవడంలో బాధ్యతలు ఊహించాలి.

## తేనా అధ్యక్షుడు ఈశ్వరి గారి రమణ



263 డివిజన్ పరిధిలోని చెరువులు కుంటలు అనేక వరద కాలువలు అన్యాక్రాంతం అవడం, దానితోపాటు ఈ చెరువులో కుంటలలో ఇక్కడి గేటెడ్ కమ్యూనిటీలు,ప్రజలు అనేక వ్యర్థాలను వేయడం వల్ల భూగర్భ జలాలు కలుసితం మవుతున్నాయి. మా వలన కొంతైనా మేలు జరగాలనే ఉద్దేశంతో ఈ చెరువులు కుంటల లో ఉన్న వ్యర్థాలను ప్రతి వారం లో ఒకరోజు మా యొక్క గ్రీన్ ఆర్మీ ద్వారా తేనా ఆధ్వర్యంలో ఈ శుద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాము.

## విజయరత్న విద్యార్థుల

# ప్రతిభా ప్రభంజనం

- ఒలింపియాడ్‌లలో పతకాలను సొంతం చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు
- మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించిన పాఠశాల యజమాన్యం















**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** క్రమశిక్షణతో కూడిన విద్యానందిస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పాఠశాల డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరెడ్డి తెలిపారు. విజయరత్న పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ, జాతీయ స్థాయి విజ్ఞాన పోటీలలో అరుదైన ఘనత సాధించి మరోసారి తమ ప్రతిభను ప్రపంచానికి చాటారు. 2025--26 విద్యాసంవత్సరానికి గాను నిర్వహించిన ఒలింపియాడ్ పోటీలలో అద్భుత ఫలితాలు నమోదు చేసి పాఠశాలకు అపార కీర్తి తెచ్చిపెట్టారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ గణిత పోటీలో విద్యార్థులు ఏకంగా 46 బంగారు పతకాలు, 3 ప్రాదేశిక పతకాలు సాధించి ప్రతిభను ప్రదర్శించారు. జాతీయ సైన్స్ పోటీలో 31 బంగారు పతకాలు గెలుచుకుని శాస్త్రీయ ఆలోచనా శక్తిని నిరూపించారు. అంతర్జాతీయ సాధారణ జ్ఞాన పోటీలో 34 పతకాలు, అందులో 1 ప్రాదేశిక పతకం సాధించి సార్వత్రిక పరిజ్ఞానంలో తమ దిట్టతను చాటారు. అంతర్జాతీయ ఆంగ్ల భాషా పోటీలో 28 పతకాలు సాధించి భాషా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.మొత్తం 142 పతకాలు సాధించడం ద్వారా విజయరత్న విద్యార్థులు విజయం అంటే ఏమిటో చూపించారు. ఈ అరుదైన విజయంతో పాఠశాల విద్యా ప్రమాణాలు, శిక్షణ విధానం, విద్యార్థుల కృషి మరోసారి వెలుగులోకి వచ్చాయి.

విజేతలైన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు కె. విజయసేనా రెడ్డి, ఎం. నరేంద్రనాథ్, ఎం. నరసింహ్మారావు, కె. శ్రీనివాస్ రెడ్డి పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "మా విద్యార్థుల ఈ ఘన విజయం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. పట్టుదలతో కృషి చేస్తే అసాధ్యం అనేదే లేదని వారు నిరూపించారు. ఉపాధ్యాయుల అహర్నిశ శ్రమ, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల నిరంతర సాధన ఈ ఫలితాలకు పునాది" అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై విజయరత్న విద్యార్థులు మెరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**జాతీయ విజ్ఞాన దినోత్సవం -- వైజ్ఞానిక సృజనాత్మకతకు వేదిక**

సందర్భంగా పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సిద్ధం చేసిన శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం విభాగాలకు చెందిన అనేక వినూత్న ఆవిష్కరణలు ప్రదర్శించబడ్డాయి.

డిఎన్ఏ నిర్మాణ నమూనా ద్వారా జీవకణాల రహస్యాలను వివరించారు. జీర్ణ వ్యవస్థ పనితీరును స్పష్టంగా చూపిస్తూ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి విధానం, వర్షపు నీటి సంరక్షణ పద్ధతులు వంటి ప్రాజెక్టులు ప్రస్తుత కాలానికి ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి.వ్యవసాయ రంగంలో ప్రకృతి విపత్తులను ముందుగా గుర్తించే సంకేత పరికరం నమూనా రైతులకు ఎంతో దోహదపడుతుందని విద్యార్థులు వివరించారు. ఆధునిక సమాజంలో యంత్ర మానవుల అవసరం, వాటి సామర్థ్యాలు, సాంకేతిక వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. కలుషిత జలాలను శుద్ధి చేసి వినియోగయోగ్యమైన నీటిగా మార్చే విధానాన్ని ప్రదర్శించి పర్యావరణ పరిరక్షణపై సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమం విద్యార్థుల పరిశోధనా దృక్పథం, సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలకు అద్దం పట్టింది. ఒలింపియాడ్ విజయాలు, విజ్ఞాన ప్రదర్శనలు కలిసి విజయరత్న పాఠశాలను ప్రతిభా కేంద్రముగా నిలబెట్టాయి.

పతకాలు సాధించిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించారు.

